# ప్రజల మాట ప్రగతి బాట

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గం

### ఎమ్మెల్యే వివేకానంద్‌కు సంఘాల మద్దతు



ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు మద్దతు తెలుపుతున్న పద్మశాలి సంఘం సభ్యులు

జీడిమెట్ల, నవంబర్ 11 : రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పని చేస్తున్న బీఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. శనివారం సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని పద్మశాలి సంఘం సభ్యులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను కలిసి తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పద్మశాలీల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జయరాం, పద్మశాలి సంఘం కన్వీనర్ గోపాల్, కో కన్వీనర్ ఎర్వ శంకరయ్య, నాయకులు మురళీ, హరినారాయణ, జి.రాజశేఖర్, జనార్దన్, పెద్ది మల్లేశం, పద్మశాలి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

* కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రజక సంఘం నాయకుడు సింగారం మల్లేష్ ఆధ్వర్యంలో రజక సంఘం నాయకులు ఏకగ్రీవ తీర్మాణం చేసి ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఆంజనేయులు, శంకర్, బాలయ్య, వెంకటయ్య, పురుషోత్తం, విఠల్, యాదగిరి, వెంకటేశ్, గణేశ్, చంటి, కృష్ణమూర్తి, సత్యనారాయణ, నర్సయ్య, శ్రీను, చందు, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ పార్టీకి ధన్వంతరి సంఘం మద్దతు

జగద్గిరిగుట్ట, నవంబర్ 11 : అనుభవ వైద్యులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని కార్పొరేటర్ జగన్ అన్నారు. జగద్గిరిగుట్టలో ధన్వంతరి జయంతి సందర్భంగా శనివారం అనుభవ వైద్యుల సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కొండపై సంఘం కార్యాలయ నిర్మాణానికి సహకారం ఉంటుందని తెలిపారు. ఎమ్మెల్యే వివేకానంద్ గెలుపు కోసం కృషి చేస్తామని వైద్యులు పేర్కొన్నారు. సమావేశంలో ధన్వంతరి సంఘం సభ్యులు విష్ణు, రాము, రవి, బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

# హ్యాట్రిక్ విజయం సాధిస్తాం..

- నిజాంపేట్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



ప్రగతినగర్‌లో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి, తదితరులు



బీఆర్ఎస్‌లో చేరిన 25వ డివిజన్ మహిళలు,యువకులతో ఎమ్మెల్యే వివేకానంద్, మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి

దుండిగల్,నవంబర్ 11 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి మూడోసారి గెలుపొంది హ్యాట్రిక్ సాధిస్తానని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం ఆయన నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతినగర్,నిజాంపేట్‌ల్లో మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 3వ డివిజన్ పరిధిలోని ఎలీఫ్ నుంచి బయల్దేరి ఇంటింటి ప్రచారం చేశారు. గడిచిన తొమ్మిది ఏండ్ల కాలంలో తానుచేసిన అభివృద్ధిని చూసి మరో సారి ఆశీర్వదించాలన్నారు. అనంతరం డివిజన్‌ల్లో ఏర్పాటు చేసిన ప్రజాఆశీర్వాదసభలల్లో పాల్గొని ప్రసంగించారు. విపక్షపార్టీలు ఎన్నికుట్రలు,కుతంత్రాలు చేసిన కుత్బుల్లాపూర్‌లో తన విజయాన్ని అడ్డుకోలేరన్నారు. నియోజకవర్గంలో సుమారు రూ. 6 వేల కోట్లతో పలు అభివృద్ధి పనులు చేశామన్నారు. అనంతరం వివిధ డివిజన్లకు చెందిన ప్రజలు బీఆర్ఎస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే వివేకానంద్, మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో డిప్యూటీమేయర్ ధన్‌రాజు యాదవ్,నగరపాలక సంస్థ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయప్రసాద్,సీనియర్ నాయకులు కొలన్ గోపాల్ రెడ్డి, కార్పొరేటర్లు, పార్టీ డివిజన్ అధ్యక్షులు,అనుబంధ విభాగాల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

*నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి,14వ డివిజన్‌లోని వెంకటసాయి గోల్డేన్ హైట్స్,ఏఅండ్ బీ బ్లాక్‌ల్లో పార్టీ నిజాంపేట్ నగర అధ్యక్షుడు రంగరాయప్రసాద్, స్థానిక కార్పొరేటర్ రాజేశ్వరీచౌదరితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.కారుగుర్తుకు ఓటు వేసి కేపీ వివేకానంద్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ నేత వెంగయ్యచౌదరి తదితరులు పాల్గొన్నారు.

*గాజులరామారం సర్కిల్, చింతల్ డివిజన్ పరిధిలోని రోడామిస్త్రీనగర్ ఏ అండ్ బీ బ్లాక్‌ల్లో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మహ్మద్ మక్సూద్‌ఆలీ ఆధ్వర్యంలో పలువురు కార్యకర్తలు ఎమ్మెల్యే వివేకానంద్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ప్రతులను ఓటర్లకు అందజేసి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.



ఇంటింటి ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ రాజేశ్వరి, రంగరాయప్రసాద్, తదితరులు



రోడామిస్త్రీనగర్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న మహ్మద్ మక్సూద్‌ఆలీ తదితరులు

# ప్రయాణం సాఫీగా సాగేలా.. రోడ్ల అభివృద్ధి

- కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో సుమారు రూ. 2,402 కోట్లతో రహదారుల నిర్మాణం
- రూ.1,300 కోట్లతో సుచిత్ర మెయిన్ రోడ్డు విస్తరణ, ఫ్లైఓవర్ల నిర్మాణం, జంక్షన్ల అభివృద్ధి
- రూ. 50 కోట్లతో సుభాష్‌నగర్‌లో స్టీల్ బ్రిడ్జి నిర్మాణం
- లింక్ రోడ్ల అభివృద్ధితో తీరనున్న ట్రాఫిక్ సమస్య..
- హర్షం వ్యక్తం చేస్తున్న నియోజకవర్గ ప్రజలు



అభివృద్ధి పరిచిన సూరారం-గండిమైసమ్మ రోడ్డుపై సాఫీగా వెళ్తున్న వాహనదారులు

కుత్బుల్లాపూర్, నవంబర్11 : హైదరాబాద్ మహానగరంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన బహుముఖ వ్యూహంతో నాడు గంటల్లో సాగిన ప్రయాణం నేడు నిమిషాల్లోనే ముగుస్తున్నది. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సుమారు రూ.1600 కోట్లతో రహదారులను అభివృద్ధి పరిచి.. ప్రయాణం సాఫీగా సాగిపోయేలా.. నియోజకవర్గంలోని రహదారులను నిర్మించారు. దేశంలోనే ఏ ఇతర నగరాల్లో చేపట్టని విధంగా, ప్రజలకు ట్రాఫిక్ చిక్కులు తప్పించేందుకు చేపడుతున్న హెచ్ఆర్‌డీసీఎల్, ఎస్ఆర్‌డీపీ పనులు ఇప్పటికే కొన్ని పూర్తికాగా.. మిగిలిన రహదారులు, ఫ్లైఓవర్ల నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. కోర్ సిటీలో ఉన్న మౌలిక వసతులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం వ్యాప్తంగా కల్పిస్తున్నారు. ప్రణాళికాబద్ధమైన పట్టణీకరణే లక్ష్యంగా మౌలిక వసతుల కల్పనపై ఎమ్మెల్యే వివేకానంద్ ప్రధానంగా దృష్టిపెట్టారు.

### రూ.162.7 కోట్లతో రోడ్ల అభివృద్ధి పనులు

పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొని కొత్త రోడ్ల నిర్మాణం, ఉన్న రోడ్ల పరిరక్షణ, ప్రత్యేక ప్రణాళిలతో లింకు రోడ్లను అభివృద్ధి చేస్తూ ట్రాఫిక్ రహిత నగరంగా తీర్చిదిద్దుతున్నారు. ఇందులో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు హెచ్ఎండీఏ మాస్టర్ ప్లాన్‌కు అనుగుణంగా రూ.162.7 కోట్లతో పలుచోట్ల లింకు రోడ్లను ఏర్పాటు చేశారు. ఈ లింకురోడ్ల ఏర్పాటుతో వాహనదారులకు దూరం తగ్గడంతో పాటు ఇంధన వ్యయం కూడా తగ్గింది. అంతేకాకుండా సమ యం ఆదా అవుతున్నది. ఇది సత్ఫలితాలు ఇవ్వడంతో ఇటీవల మరో రూ. 162 కోట్లు మంజూరు చేయగా పనులు మొదలయ్యాయి.

### పలుచోట్ల పూర్తయిన రోడ్డు పనులు

* బాలానగర్ నుంచి సూరారం కట్టమైసమ్మ వరకు రోడ్డు అభివృద్ధి, సూరారం నుంచి బౌరంపేట రోడ్డు వరకు, నిజాంపేట రోడ్డు అభివృద్ధి, ఉషోదయ టవర్స్ నుంచి కూకట్ పల్లి వరకు రోడ్డు నిర్మాణాలు పూర్తయ్యాయి.

### చేపట్టాల్సిన లింకు రోడ్లు..

* ప్రగతినగర్ నుంచి ఎల్లమ్మబండ మీదుగా మహదేవపురం వెటర్నరీ దవాఖాన వరకు..
* నిజాంపేట వీఎన్ఆర్ కళాశాల నుంచి పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ వరకు..
* సుభాష్‌నగర్ రాంరెడ్డి నగర్ నుంచి ఫాక్స్ సాగర్ మీదుగా ఎన్‌హెచ్44 జాతీయ రహదారి వరకు..
* కుత్బుల్లాపూర్ రోడ్డు నుంచి పైపులైన్ రోడ్డు మీదుగా గోదావరి హోమ్స్ వరకు..
* కుత్బుల్లాపూర్ రోడ్డు నుంచి పైపులైన్ రోడ్డు మీదుగా సెయింట్ ఆంథోని హైస్కూల్, వెన్నెల గడ్డ చెరువు వరకు
* కైసర్‌నగర్ హనుమాన్ టెంపుల్ నుంచి మిథులానగర్, గాజులరామారం వరకు లింకు రోడ్లు నిర్మించాల్సి ఉన్నది.

### రూ.40 కోట్లతో పూర్తయిన రోడ్ల నిర్మాణ పనులు

ఐడీపీఎల్ చౌరస్తా నుంచి కట్టమైసమ్మ ఆలయం వరకు, షాపూర్‌నగర్ నుంచి బాచుపల్లి మీదుగా కైసర్‌నగర్ వరకు, గాజులరామారం చౌరస్తా నుంచి ఎల్లమ్మబండ వరకు, ఐడీపీఎల్ చౌరస్తా నుంచి జగద్గిరిగుట్ట వరకు, కుత్బుల్లాపూర్ మున్సిపల్ కార్యాలయం నుంచి సుచిత్రా చౌరస్తా వరకు రోడ్డు నిర్మాణ పనులు పూర్తయ్యాయి.

### సుమారు రూ. 2002 కోట్లతో చేపట్టిన ప్రధాన నిర్మాణాలు

* రూ. 400 కోట్లతో బాలానగర్ ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించారు.
* రూ.77 కోట్లతో బాచుపల్లిలో 1.3 కిలోమీటర్ల మేర చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి.
* రూ.45 కోట్లతో మల్లంపేట ఓఆర్ఆర్ పైకి ఎక్కేందుకు, దిగేందుకు నాలుగు ర్యాంపుల నిర్మాణం.
* రూ.25 కోట్లతో 7 కిలోమీటర్ల మేర బాహదూర్‌పల్లి నుంచి దూలపల్లి మీదుగా కొంపల్లి వరకు రోడ్డు నిర్మాణం
* రూ.58 కోట్లతో 7 కిలోమీటర్ల మేర బాచుపల్లి నుంచి బౌరంపేట మీదుగా మల్లంపేట వరకు నిర్మిస్తున్న రోడ్డు.
* బాచుపల్లిలో కొనసాగుతున్న ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు.
* రూ. 1300 కోట్లతో డెయిరీ ఫామ్ రోడ్డు నుంచి కొంపల్లి పల్లి వరకు ఐదు ఫ్లైఓవర్ల, జంక్షన్ల అభివృద్ధి, రోడ్డు విస్తరణ
* రూ. 50 కోట్లతో సుభాష్‌నగర్ నాలాపై స్టీల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు నిధులు మంజూరు.
* రూ. 4 కోట్లతో ఐడీపీఎల్ చౌరస్తాలో ఫుట్‌ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి, అదేవిధంగా మరో రూ.4 కోట్లతో షాపూర్‌నగర్‌లో చేపట్టిన ఫుట్‌ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తయింది. వివిధ ప్రాంతాలో రోడ్ల నిర్మాణం పూర్తవడంతో ప్రజలు సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT AT :: MEDCHAL**
**O.S.NO. 571 OF 2023**

**Between:**

1. Smt. Thatipamula Prasanna, W/o. Late Thatipamula Prabhakar, Aged about 48 years, Occ: Household, R/o. H.No. 07/008/A/259/P, Street No. 4, Bhagyalakshmi Colony, Quthbullapur, Medchal-Malkajgiri District, T.S.-500 055.
2. Smt. Thatipamula Sneha, D/o. Late Thatipamula Prabhakar, W/o. Vada Vamsridhar, Aged about 29 years, Occ: Household, R/o. F.No. 739, MIG 2 JSK Towers, KPHB Colony, Kukatpally, Medchal-Malkajgiri District, T.S.-500 072.
3. Sri Thatipamula Sai Teja, S/o. Late Thatipamula Prabhakar, Aged about 25 years, Occ: Pvt. Employee, R/o. H.No. 07/008/A/259/P, Street No. 4, Bhagyalakshmi Colony, Quthbullapur, Medchal-Malkajgiri District, T.S.-500 055. ...Plaintiffs

AND

1. The Tahsildar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana.
2. All Concerned. ...Defendants

Please take notice that the above named plaintiff herein filed above O.S. against the Tahsildar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist. and all concerned to declare the plaintiff as legal heir of the suit schedule property mentioned below. If any person or persons are having any objections whatsoever may file Vakalat and W.S. The matter is posted on 28-11-2023 or else matter will be decided ex-parte.

**SCHEDULE OF PROPERTY**

All that open land bearing Plot No. 259/Part (West Side Portion) admeasuring an area of 150 Sq.Yds., equivalent to 125.4 Sq.mts. (Out of 300 Sq.Yds.) in Survey No. 239/4, Covered under Block No. 7, situated at Subash Nagar, Jeedimetla Village, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District and bounded by: NORTH: 30' WIDE ROAD, SOUTH: NEIGHBOUR'S LAND, EAST: PLOT No. 259/PART, WEST: PLOT No.258.

Therefore all concerned hereby informed to attend before the Hon'ble II Addl. JUNIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT at MEDCHAL on 28-11-2023 at 10.30 am in person or through their counsel all concerned otherwise the matter will be heard and decided in your absence.

//By order of the Court//
**A.MANIKANTA,** Advocate
Flat No. 302, H.No. 17-1-388/32,
Prerna Residency, Laxminagar Colony,
Saidabad, Hyd-500 059, **9949837788.**